శివరాత్రికి ఉత్సవాలకు సర్వం సిద్ధం

- ముస్తాబైన పురాతన శివాలయాలు
- ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు

నిడదవోలు: మహాశివరాత్రి ఉత్సవాలకు నియోజక వర్గంలోని శైవక్షేత్రాలు ముస్తాబయ్యాయి. ఆయా అలయ కమిటీల ఆధ్వర్యంలో ఆలయాలు, పరిస రాలను విద్యుత్ దీపాలంకరణలు, భారీ సెట్టింగ్ లతో సుందరంగా తీర్చిదిద్దారు. శివరాత్రి రోజు బుధవారం స్వామిని దర్శించుకొనేందుకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిడదవోలు పట్టణంలో వేంచేసిన చరిత్రాత్మక పురాతన శైవక్షేత్రాలు రాజ రాజేశ్వరి సహిత గోలింగేశ్వరస్వామి ఆలయం, సోమేశ్వరస్వామివారి ఆలయాల్లో విద్యుత్ అలంక రణలతో సుందరంగా తీర్చిదిద్దారు. ఈ ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం భారీ పందిళ్లు, బారికేడ్లు ఏర్పాటు చేశారు. రాత్రి భక్తుల సౌకర్యార్థం సాం స్కృతిక, సంప్రదాయ ప్రదర్శనలు ఏర్పాటు చేశారు. శివుడికి అత్యంత ప్రీతికరమైన శివరాత్రి కావడంతో పశ్చిమడెల్టా ప్రధాన కాలువలో అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు తెల్లవారుజామునే గంగస్నానాలు ఆచరించి శివాలయాల్లో ప్రత్యేక అభిషేకాలు చేస్తారు.


నిడదవోలు పట్టణంలో గోలింగేశ్వరస్వామి ఆలయంలో చేసిన ఏర్పాట్లు


మల్లేశ్వరంలో కపిల మల్లేశ్వరస్వామి


కాటకోటేశ్వరంలో ఉమా కాటకూటేశ్వరస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిళ్లు

ఆలయాల వద్ద శివరాత్రి శోభ

పెరవలి: మహాశివరాత్రి పర్వదినం కోసం శివాల యాలు ముస్తాబవుతున్నాయి. మండలంలో అన్న వరప్పాడు, మల్లేశ్వరం, ఖండవల్లి, ముక్కామల, పెరవలి, తీపర్రు, కాకరపర్రు, కానూరు అగ్రహారం , కానూరు, కాపవరం, పిట్టల వేమవరం, కడిం పాడు గ్రామాల్లో పండగ శోభ కనిపిస్తోంది. ప్రతి ఆలయం వద్ద చలువపందిళ్లు వేసి అలంకరించారు. భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముం దస్తుగానే అన్ని చర్యలు తీసుకుంటున్నారు. ఉదయం 10 గంటల నుంచి తీపర్రు, మల్లేశ్వరం, అన్నవరప్పాడు గ్రామాల్లో ఆయా ఆలయాల వద్ద భక్తులకు ఉచిత భోజనవసతి కల్పించారు. మధ్యాహ్నం రథోత్సవం జరుగుతుంది.

భక్తులకు స్ఫటిక లింగ దర్శనం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అన్నవర ప్పాడు విశ్వేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న స్ఫటికలింగ దర్శనం బుధవారం ఉదయం 6 గం టల నుంచి ప్రారంభమవుతుందని ఆలయ నిర్వా హకులు తెలిపారు. ఇందుకోసం రాష్ట్ర నలు మూలల నుంచి భక్తులు తరలివచ్చి స్ఫటికలిం గాన్ని స్వయంగా ముట్టుకుని స్వామికి మొక్కులు చెల్లించుకుంటారు.

శివరాత్రికి ముస్తాబైన ఆలయాలు

నల్లజర్ల: శివరాత్రి ఉత్సవాలకు శైవక్షేత్రాలు ముస్తా బవుతున్నాయి. అనంతపల్లిలో వేంగి రాజుల కాలం నాటి ఆనవాళ్లను చాటి చెప్పే అతిపురాతన వేగిలిం గేశ్వర స్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్నట్టు ఈఓ ఎం .లక్ష్మీ శరణ్య, పాలక మండలి చైర్మన్ చిక్కాల నాగేశ్వరావు తెలిపారు. శనివారం తెల్లవారు జామున 3.15కు కల్యాణోత్సవం జరుగుతుంది. అలాగే, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, ఏకాహం, అమ్మవారికి కుంకుమ పూజ, అన్న సంతర్పణ నిర్వ హిస్తారు. నల్లజర్లలో ఉమా చంద్రమౌళీశ్వరాలయం , పోతవరం, శింగరాజుపాలెం, తెలికిచెర్ల గ్రామాల్లోని ఆలయాల్లో కూడా శివరాత్రి ఉత్సవా లకు ఏర్పాట్లు చేశారు. ఆలయాలకు రంగులు, చలువ పందిళ్లు వేసి భక్తుల కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయాలను విద్యుద్దీపాలతో అలంకరించారు. దూబచర్లలోని లలితా కామేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నుంచి మార్చి 2 వరకూ 23వ కల్యాణోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాతిన సత్యనారాయణ, కోశాధికారి వంకదార శ్రీరామచం ద్రమూర్తి తెలిపారు.


అన్నవరప్పాడులో స్పటిక లింగం

నేటి నుంచి ఉమా కాటకూటేశ్వరలింగేశ్వర స్వామి కల్యాణోత్సవాలు

నిడదవోలు రూరల్: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని మండలంలోని కాటకోటేశ్వరం లో ప్రసిద్ధి గాంచిన శ్రీ ఉమా కాటకూటేశ్వర లింగే శ్వరస్వామి 62వ వార్షికోత్సవాలు ఈనెల 26 తేదీ నుంచి మార్చి 2 వరకు ఘనంగా నిర్వహించేం దుకు ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. పరిసర ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లు సిద్ధం చేశారు. కంసాలిపాలెంలో వేంచేసిన అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి శివ పంచాయతన, రావిమెట్లలోని పార్వతీ సమేత సోమేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక అభిషే కాలు, పూజలు నిర్వహించనున్నారు. ఆలయాల వద్ద ప్రత్యేక క్యూలైన్లు, చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు.

క్లుప్తంగా

నీటి లభ్యతపై జిల్లా అధికారుల ఆరా


పోలవరం కుడికాలువలో ఆరుతడి పంటలకు నీటి లభ్యతపై పరిశీలిస్తున్న అధికారులు

నల్లజర్ల: మెట్ట ప్రాంతంలో పోలవరం కుడి కాలువ కింద సాగుచేస్తున్న మొక్కజొన్న, మినుము పంటలకు నీటి తడులు ఏ మేరకు అవసరం, ఉన్న నీటి నిల్వలు ఏ మేరకు ఉన్నా యనే విషయాలను జిల్లా అధికారులు మంగళ వారం సాయంత్రం నల్లజర్ల మండలంలోని వివిధ గ్రామాలలో పరిశీలించారు. ప్రతి ఏటా రబీ సీజన్‌లో కుడి కాలువలో ఉన్న నీటిని ఇం జిన్ల ద్వారా తీసుకొని పంటలను గట్టెక్కిస్తు న్నారు. ఈ ఏడాది నీరంతా దిగువకు వెళ్లిపో వడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తూ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై సాధ్యా సాధ్యాలను పరిశీలించడానికి జిల్లా వ్యవసా యాధికారి మాధవరావు, కొవ్వూరు ఆర్డీఓ, కొవ్వూరు డివిజన్ వ్యవసాయశాఖ ఏడీఏ చం ద్రశేఖర్, నల్లజర్ల తహసీల్దారు నాయుడు, మం డల వ్యవసాయాధికారి కమల్‌రాజ్ పరిశీలిం చారు. అనంతరం గొల్లగూడెం వద్ద ఉన్న షట్ట ర్‌ను పరిశీలించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి వివిధ గ్రామాలలో రైతులు కోరిన మేరకు సాగునీరు అందించే ఏర్పాటు చేస్తామని వీరంతా రైతులకు వివరించారు. పంటలు ఎండిపోయే పరిస్థితి ఉండబోదని వివరించారు.

20 మందికి కంటి ఆపరేషన్లు

తాళ్లపూడి: తాళ్లపూడిలో రాజరాజేశ్వరీ రామకృ ష్ణన్ విజన్ సెంటర్‌లో కంటి పరీక్షలు నిర్వహిం చి ఆపరేషన్లు అవసరమైన 20 మందిని మం గళవారం నిడదవోలు ప్రత్యేక వాహనంలో తర లించారు. మండలంలోని వివిధ గ్రామాల్లో నుంచి కంటి పరీక్షలు నిర్వహించి వారిని ఎం పిక చేశారు. హెల్ప్ ఏజ్ ఇండియా వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిం చినట్టు విజన్‌సెంటర్ ప్రతినిధి నాగరాజు తెలి పారు. నిడదవోలులోని రాజేశ్వరి రామకృష్ణన్ నేత్ర వైద్యశాలలో వీరికి కంటి ఆపరేషన్లు నిర్వ హించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రావని, యామిని, విజయరాజు తది తరులు పాల్గొన్నారు.

రాధాకుమారి మృతికి సంతాపం

నల్లజర్ల: పబ్లిక్ హెల్త్ నర్స్‌గా రాధాకుమారి అం దించిన సేవలు అనిర్వచనీయమని నల్లజర్ల పీహె చ్‌సీ వైద్యులు గంగాధరరావు, సిరాజుద్దీన్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం పొందిన పీహెచ్‌ఎన్ రాధాకుమారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆసుపత్రి ఆవ రణలో మంగళవారం సాయంత్రం వైద్య ఉద్యో గులు సంతాప సమావేశం నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి రాధాకుమారి మర ణానికి ప్రగాఢ సంతాపం, ఆమె కుటుంబానికి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో సూపర్‌వై జర్లు అన్నమ్మ, సత్యనారాయణ, సీనియర్ అసి స్టెంట్ డానియేలు రాజు, వైద్య ఉద్యోగుల సం ఘం నాయకుడు జీవీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన

ఉండ్రాజవరం: వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించ వలసిన బాధ్యత తల్లిదండ్రులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులపై ఉందని మండల పారిశుధ్య సమన్వయకర్త కత్తుల ప్రకాష్ అన్నారు. మంగళ వారం ఉండ్రాజవరం ఉన్నత పాఠశాలలో జరు గుతున్న జ్ఞానజ్యోతి శిక్షణలో ఆయన పాల్గొని, మాట్లాడారు. కార్యక్రమంలో ట్రైనర్స్ శ్రీనివాసు, కాశీవిశ్వనాథం, సూపర్వైజర్లు బాల సరస్వతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పొగాకు కొనుగోలుకు రెడీ

- ముహూర్తం ఖరారు చేసిన అధికారులు
- మార్చి 10, 19 తేదీల్లో ఎస్‌ఎల్‌ఎస్, ఎస్‌బీఎస్ కొనుగోలు
- మార్చి 24న పొగాకు కొనుగోళ్లు ప్రారంభం
- 240 మిలియన్ల కిలోల ఉత్పత్తి అంచనా
- 170 మిలియన్ల కిలోల ఉత్పత్తికి అనుమతి

దేవరపల్లి: రాష్ట్రంలో పొగాకు కొనుగోలుకు అధికా రులు ముహూర్తం ఖరారు చేశారు. మంగళవారం గూంటూరులోని పొగాకు బోర్డు కార్యాలయంలో బోర్డు చైర్మన్ సీహెచ్ యశ్వంత్ కుమార్ అధ్యక్షతన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ ఆధ్వర్యంలో పొగాకు ఉత్పత్తి దారుల సంఘాలు, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, డైరెక్టర్ల సమావేశం నిర్వహిం చారు. రాష్ట్రంలోని ఎస్‌బీఎస్, ఎన్‌బీఎస్, ఎస్‌ఎల్ ఎస్ ప్రాంతాల్లో పొగాకు కొనుగోళ్లు ప్రారంభ తేదీలపై చర్చించారు. మార్చి 10, 19, 24 తేదీల్లో పొగాకు కొనుగోళ్లను మూడు దఫాలుగా చేయ డానికి నిర్ణయించినట్టు దేవరపల్లి పొగాకు వేలం కేంద్రం రైతు సంఘం అధ్యక్షుడు కరుటూరి శ్రీనివాస్, రైతు సంఘం సభ్యులు ధర్మావతారం తెలిపారు. మార్చి పదిన ఎస్‌బీఎస్ ప్రాంతంలోని ఐదు వేలం కేంద్రాల్లోను, 19న ఎస్‌ఎల్‌ఎస్ ప్రాం తంలోని ఆరు వేలం కేంద్రాల్లోను, 24న తూర్పు, ఏలూరు జిల్లాలోని ఐదు వేలం కేంద్రాల్లో పొగాకు కొనుగోళ్లు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో 18 వేలం కేంద్రాల పరిధిలో సుమారు 52 వేల మంది రైతులు పొగాకు సాగు చేస్తున్నారు. ఎస్‌బీఎస్ ప్రాంతంలోని ఒంగోలు, టంగుటూరు, కొండేటి, వెల్లంపల్లి, ఎస్‌ఎల్‌ఎస్ ప్రాంతంలో పొదిలి, కందు కూరు, కనిగిరి, డీసీ పల్లి, కలిగిరి, ఎన్‌ఎల్‌ఎస్ ప్రాంతంలోని దేవరపల్లి, గోపాలపురం, కొయ్యల గూడెం, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో పొగాకు సాగవుతోంది. 2023–24 పంట కాలంలో రాష్ట్రం లోని 16 వేలం కేంద్రాల పరిధిలో 142 మిలియన్ల కిలోల ఉత్పతికి అనుమతి ఇవ్వగా, 215 మిలి యన్ల కిలోలు ఉత్పత్తి జరిగింది. ఈ ఏడాది 170 మిలియన్ల కిలోల ఉత్పత్తి లక్ష్యంగా కాగా, దాదాపు 240 మిలియన్ల కిలోలు ఉత్పత్తి అవుతుందని అధి కారులు అంచనా వేస్తున్నారు. గత ఏడాది ఎస్‌ఎల్‌ఎస్ ప్రాంతంలోని ఐదు వేలం కేంద్రాల్లో 52.02 మిలియన్ల కిలోల ఉత్పత్తి లక్ష్యం కాగా, 66.54 మిలియన్ల కిలోలు ఉత్పత్తి అవుతందని అధికారులు అంచనా వేయగా, 67.26 మిలియన్ల కిలోలు ఉత్పత్తి అయింది. ఎస్‌బీఎస్‌లో 46.62 మిలియన్ల ఇకలోల ఉత్పత్తి లక్ష్యం కాగా, 79.13 మిలియన్ల కిలోలు, ఎస్‌ఎల్‌ఎస్ ప్రాంతంలో ఎస్ ఎల్ఎస్ ప్రాంతంలో 43.36 మిలియన్ల కిలోల ఉత్తత్తి లక్ష్యం కాగా, 68.96 మిలియన్ల కిలోల పొగాకు ఉత్పత్తి అయింది. ఈ ఏడాది ఎస్‌ఎల్‌ఎ స్(వర్జీనియా) పొగాకు సుమారు 83 మిలియన్ల కిలోలు అవుతుందని అధికారులు, రైతు సం ఘాల ప్రతినిధులు అంచనా వేస్తున్నారు. బోర్డు నిబంధనలను పక్కన పెట్టి రైతులు అధిక విస్తీర్ణం లో పొగాకు పంట వేశారు. సుమారు 80 శాతం కౌలు రైతులు అధిక ధరకు భూములను కౌలుకు తీసుకుని పొగాకు సాగు చేస్తున్నారు. ఈ సమా వేశంలో పొగాకు బోర్డు ప్రొడక్షన్ మేనేజరు సుబ్బారావు, డైరెక్టర్ శ్రీనివాసరావు, రాజమహేం ద్రవరం రీజినల్ మేనేజరు జీఎల్‌కే ప్రసాద్, బోర్డు అధికారులు, రైతు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.


దేవరపల్లి మండలం చిన్నాయిగూడెంలో అమ్మకానికి సిద్ధంగా ఉన్న పొగాకు బేళ్లు


గోపాలపురంలోని పొగాకు వేలం కేంద్రం

అక్రమ ర్యాంప్‌ను పరిశీలించిన అధికారులు

పెరవలి: ఖండవల్లిలో అధికార పార్టీ నాయకులు అక్రమంగా ఏర్పాటు చేసిన ఇసుక ర్యాంప్‌ను బుధవారం రెవెన్యూ, పోలీస్ అధికారులు పరిశీ లించారు. ‘సాక్షి’ దినపత్రిలో బుధవారం వచ్చిన ‘బరి తెగించారు’ అన్న శీర్షికకు అధికా రులు ర్యాంప్ ఎక్కడ ఉందా అని పరుగులు పెట్టారు. ఖండవల్లిలో గోదావరి లంకలో మారుమూల ప్రాంతంలో దీనిని అధికార పార్టీకి చెందిన ఒక ప్రజా ప్రతనిధి ఏర్పాటు చేసినట్లు విశ్వశనీయంగా తెలిసింది. ఇక్కడ నుంచి రాత్రి సమయాల్లో ఇసుకను అక్రమంగా తరలిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవటంతో అధికార పార్టీ నేతలు బరితెగించి ర్యాంప్ ఏర్పాటు చేసు కున్నారు. దీనికి టీడీపీ, జనసేన నాయకుల అం డదండలు పుష్కలంగా ఉంటంతో వీరి దోపిడీకి అడ్డేలేకుండా పోయింది. ‘సాక్షి’లో వచ్చిన వార్తకు స్పందించిన తహసీల్దార్ డి.అచ్యుత కుమారి ర్యాంప్ వేసిన ప్రాంతానికి నేరుగా వెళ్లి స్థానిక అధికారులపై ఆగ్రహించారు. ఎవరి అను మతులు లేకుండా, ఎటువంటి పత్రాలు లేకుం డా ఇక్కడ ర్యాంప్ ఏర్పాటు చేస్తే స్థానిక అధి కారులు ఏమి చేస్తున్నట్లు, అసలు గ్రామంలో జరుగుతుంది ఏమైనా తెలుసా అసలు ఉద్యోగం చేస్తున్నారా అని ఆగ్రహించినట్లు చెప్పుకుం టున్నారు. పొక్లెయిన్ తీసుకువచ్చి ర్యాంప్ బాటను తొలగించాలని, అంతే కాకుండా బాటకు గండి కొట్టాలని వెంటనే ఈ పని చేయాలని ఆదేశించారు. పోలీసులు మేమూ ఉన్నామని తెలిసేందుకు ఒక కానిస్టేబుల్ వచ్చి ర్యాంప్ చూసి వెళ్లిపో యారు. దీనిని బట్టి పోలీసులకు ఎటువంటి బాధ్యత లేనట్టుగా ఉం దని స్థానికులు చెప్పుకుంటున్నారు. రెవెన్యూ అధి కారులు నేరుగా ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు కనీసం కాపలా కూడా ఏర్పాటు చేయలేదని పోలీ సులు ఎంత బాధ్యతగా వ్యవహరిస్తున్నారో దీనిని బట్టే తెలుస్తుందంటున్నారు. ఏది ఏమైతేనే అక్రమ ఇసుక ర్యాంప్ ప్రస్తుతానికి మూతపడిం దని చెప్పవచ్చు.


ఖండవల్లిలో అక్రమ ఇసుక ర్యాంప్ పరిశీలిస్తున్న తహసీల్దార్ అచ్యుతకుమారి

సాక్షి ఇంపాక్ట్

పుష్కరాల నాటికి హేవలాక్ బ్రిడ్జి అభివృద్ధి

- వంతెన, స్నానఘట్టాలకు రూ.90 కోట్ల మంజూరు
- ఎంపీ పురందేశ్వరి

కొవ్వూరు: గోదావరి పుష్కరాల నాటికి హేవలాక్ బ్రిడ్జిని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. కొవ్వూరులో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కేఎస్ జవహర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ జిల్లా కార్యాలయానికి మంగళవారం ఆమె వెళ్లారు. ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించారు. అనంతరం విలేక ర్లతో మాట్లాడుతూ, హేవలాక్ బ్రిడ్జి, స్నాన ఘట్టాల అభివృద్ధికి కేంద్రం రూ.90 కోట్లు మంజూరు చేసిందని ఎంపీ తెలిపారు. ఈ బ్రిడ్జి అభివృద్ధిపై డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టు సిద్ధమవుతోందన్నారు. పుష్కరాల నాటికి రాజ మహేంద్రవరం, నిడదవోలు, కొవ్వూరు పట్ట ణాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని చెప్పారు. గామన్ బ్రిడ్జి నుంచి దివాన్ చెరువు వరకూ కేంద్రం ఫ్లై ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసిందన్నారు. కొవ్వూరులో కోవిడ్ నుంచి నిలిపివేసిన రైళ్ల పునరుద్ధరణపై రైల్వే మంత్రి అశ్వనీ వైష్ణవ్ దృష్టికి తీసుకెళ్లానని, ఇక్కడ రైళ్లు నిలిపేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. రోడ్ల మరమ్మతులకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ రూ.4,800 కోట్లు విడుదల చేసింద న్నారు. మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్ర వ్యవసాయ మంత్రి దృష్టికి తీసుకెళ్లానని, మార్కెట్ ఇంటర్వెన్షన్ కింద క్వింటాల్ రూ.11 వేలకు పైగా కొనుగోలు చేసేందుకు ఆయన నిర్ణయించారని పురందేశ్వరి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పరిమి రాధాకృష్ణ, మాజీ ఏఎంసీ చైర్మన్ బూరుగుపల్లి వీరరాఘవులు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు సలాది సందీప్‌కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

ఎమ్మెల్యే డుమ్మా

ఎంపీ పురందేశ్వరి పర్యటనకు స్థానిక టీడీపీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు డుమ్మా కొట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయ కులందరూ పాల్గొనగా, టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులతో పాటు, జవహర్ వ్యతిరేక వర్గీయులెవరూ హాజరు కాలేదు. జవ హర్ నాయకత్వాన్ని టీడీపీలోని మరో గ్రూపు విభేదిస్తున్న నేపథ్యంలో ఆయన ఇంటికి ఎంపీ వెళ్లడం చర్చనీయాంశమైంది. గ్రూపు రాజకీ యాల నేపథ్యంలో జవహర్‌ను కొవ్వూరులో టీడీపీ రాజకీయాలకు దూరంగా పెట్టారు. దీం తో ఆయన తన వర్గీయులతో ఇక్కడ రాజకీ యంగా చక్రం తిప్పుతున్నారు. ఇటీవల జవ హర్ పుట్టిన రోజు వేడుకకు గోపాలపురం, రాజమహేంద్రవరం రూరల్, అనపర్తి ఎమ్మె ల్యేలు హాజరు కావడంతో పాటు భారీగా జన సమీకరణ చేశారు. ఈ పరిస్థితుల్లో జవహర్ ఇంటికి ఎంపీ వెళ్లడాన్ని స్థానిక ఎమ్మెల్యేతో పాటు టీడీపీలోని అచ్చిబాబు వర్గీయులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఎంపీ పర్యటనతో టీడీపీలో గ్రూపు రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి.


ఎన్‌టీఆర్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ఎంపీ పురందేశ్వరి

అగ్నిప్రమాద బాధితులకు వంట సామగ్రి పంపిణీ

ఉండ్రాజవరం: మండలంలో సూర్యారావుపాలెం, చివటం గ్రామాల్లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాల్లో ఇళ్లు కాలిపో యిన బాధితులకు ఉండ్రాజవరం తహసీల్దార్ కార్యాలయం లో మంగళవారం దుప్పట్లు, వంటసామగ్రి అందజేశారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తరపున బాధితులు గుమ్మడి లక్ష్మి, నీలం తులసమ్మలకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, లయన్స్ క్లబ్ చైర్మన్ బండి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ఒక్కో బాధిత కుటుంబానికి రెండు దుప్పట్లు, వం టసామగ్రి ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహ సీల్దార్ పీఎస్‌డీ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మోటారు సైకిళ్లను ఢీకొన్న కారు

- కారు బీభత్సం
- ఇద్దరి మృతి

కొవ్వూరు: రోడ్డు కం రైలు వంతెనపై సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆరికిరేవుల గ్రామానికి చెందిన కండెల్లి రామారావు దుర్మరణం పాలయ్యారు. కేఎల్ఎం షాపింగ్ మాల్‌లో సెక్యూరిటీగార్డ్‌గా పనిచేస్తున్న రామరావు విధులు ముగించుకొని మోటారుసైకిల్‌పై వస్తుండగా కారు ఢీకొట్టింది. ఆ దాటికి బ్రిడ్జిపై నుంచి వాడపల్లి వెళ్లే రోడ్డు మార్గంలో ఎగిరి పడి మృతి చెందారు. మరో బైక్‌పై ఉన్న వ్యక్తి తీవ్రంగా గాయపడగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలిం చారు. ఆయన చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెం దాడు. ఈయన వాడపల్లి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తిం చారు. కారు ఢీకొట్టిన దాటికి రెండు మోటారుసైకిళ్లు తునతున లయ్యాయి. ఆ కారులో నలుగురు యువకులు ఉన్నట్టు రోడ్డు మార్గంలో వెళ్లే ప్రత్యేక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ప్రమాదం సంభవించిన వెంటనే ఆ నలుగురు వ్యక్తులు కారు దిగి నడుచు కుంటూ వెళ్లి పోయినట్లు చెబుతున్నారు. కారు ఎయిర్ బెలూన్స్ తెరుచుకున్నాయి. దీంతో కారులో ప్రయాణించే వారికి ఏవిధమైన ప్రమాదం సంభవించ లేదు. మృతుడు రామారావు కుమారుడు వికాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పట్టణ సీఐ పి.విశ్వం తెలిపారు. ప్రమాద ఘటన విషయాన్ని తెలుసుకుని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్నిలు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకున్నారు.


రోడ్డు కం రైలు వంతెనపై కారు ఢీకొట్టిన ప్రమాదంలో బ్రిడ్జిపై నుంచి పడి మృతి చెందిన కండెల్లి రామారావు

ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

నిడదవోలు: ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఎన్నికల ప్రచారం మంగళవారంతో ముగిసింది. ఈనెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. నియోజకవర్గంలో మొత్తం 8,529 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో నిడదవోలు పట్టణం , రూరల్ మండలంలో 3,952 మంది ఓటర్లు, ఉండ్రాజ వరం మండలంలో 2,651 మంది ఓటర్లు, పెరవలి మండ లంలో 1926 మంది ఓటర్లు ఉన్నారు. పట్టణంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో 3 పోలింగ్ కేంద్రాలు, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో 2 పోలింగ్ కేం ద్రాలు ఏర్పాటు చేశారు. అదే విధంగా ఉండ్రాజవరం మం డలంలో ఉండ్రాజవరం జెడ్పీ హైస్కూల్లో 02 కేంద్రాలు, ఎం పీపీ నెం.1 స్కూల్‌లో 02 కేంద్రాలు ఏర్పాటు చేశారు. పెరవలి మండలంలో ప్రభుత్వ హైస్కూల్‌ల్లో 1, ఎంపీపీ నెం.1 స్కూల్‌లో 2 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు.

ఘనంగా రామలింగేశ్వరస్వామి కల్యాణం

ఉండ్రాజవరం: మహాశివరాత్రి సందర్భంగా మండలంలోని పాలంగిలో బాలాత్రిపురసుందరీ సమేత రామలింగేశ్వరస్వామి కల్యాణం మంగళవారం రాత్రి ఆలయంలో కన్నులపండువగా నిర్వహించారు. ఆలయ అర్చకుడు వెలవలపల్లి శేషు రఘుబాబు ఆధ్వర్యంలో స్వామి వారి కల్యాణం ఘనంగా నిర్వహించారు.

వంద మందికి వైద్య పరీక్షలు

చాగల్లు: వేద స్పైన్ సెంటర్ ఆధ్వర్యంలో చంద్రవరం గ్రామ సచి వాలయం వద్ద ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. వైద్య నిపు ణులు డాక్టర్ తేజో ఫణీంద్ర వైద్య సేవలు నిర్వహించారు. మం గళవారం నిర్వహించిన ఈ శిబిరంలో వెన్నుముక సమస్యలు, గైనకాలజీ సమస్యలపై పరీక్షలు నిర్వహించారు. ఫణీంద్ర మాట్లా డుతూ సరైన పౌష్టికాహారం, వ్యాయామం లేకపోతే ఎముకలు, వెన్నుముక సమస్యలు తలెత్తుతాయని, ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో 100 మంది వైద్యసేవలు పొందారు.